# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU


TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-26- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 91 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


# తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం ఉస్మానియా



- ఉస్మానియా యూనివర్సిటీని ప్రపంచంలోనే ఒక అద్భుతమైన విద్యాలయంగా తీర్చిదిద్దాలి
- ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంత చేసినా తక్కువే అవుతుంది
- నూతన హాస్టల్ భవనాలు, లైబ్రరీ రీడిరడ్ రూమ్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- "విద్యా రంగానికి ఈ ఏడాది 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం
- ఉస్మానియా కోసం వెయ్యి కోట్లు ఖర్చు చేయడానికి ఇబ్బందేమీ లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


తెలంగాణ చరిత్రకు సజీవ సాక్ష్యమైన ఉస్మానియా యూనివర్సిటీని ప్రపంచంలోనే ఒక అద్భుతమైన విద్యాలయంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చరిత్రను నిక్షిప్తం చేసిన, తెలంగాణ పదానికే ప్రత్యామ్నాయంగా నిలిచిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎంత చేసినా తక్కువే అవుతుందని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం నూతన హాస్టల్ భవనాలు, లైబ్రరీ రీడిరడ్ రూమ్ నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే, కొత్తగా నిర్మించిన దుందుభి, భీమ హాస్టల్ భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ ఠాగూర్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఉస్మానియాను ఒక అద్భుతమైన వర్సిటీగా తీర్చిదిద్దడానికి ఇంజనీరింగ్ నిపుణులు, విద్యా శాఖ నిపుణలతో ఒక కమిటీని నియమించి సమగ్రమైన అంచనాలు రూపొందించాలని విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ని ఆదేశించారు. స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వర్సిటీల ప్రమాణాలను మించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడానికి ఎన్ని నిధులైనప్పటికీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

"విద్యా రంగానికి ఈ ఏడాది 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం.

మిగతా 2లో

## అడవిలోకి తీసుకెళ్లి భార్యను హత్య చేసిన భర్త

- రాంగ్ నంబర్ ద్వారా పరిచయం... ఆపై ప్రేమ వివాహం
- భార్య ఫోన్ కాల్స్‌పై అనుమానంతో తరచూ గొడవలు
- సోమశిలకు వెళదామని చెప్పి అడవిలోకి తీసుకెళ్లిన భర్త
- గొంతు నులిమి, కత్తితో పొడిచి దారుణ హత్య
- పెట్రోల్ పోసి నిప్పంటించి, పోలీసుల ఎదుట లొంగుబాటు
- నాగర్‌కర్నూల్ జిల్లాలో వెలుగు చూసిన దారుణ ఘటన



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

భార్య ఎవరితోనో తరచూ ఫోన్‌లో మాట్లాడుతోందన్న అనుమానం ఓ భర్తను కిరాతకుడిగా మార్చింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యనే అత్యంత దారుణంగా హతమార్చాడు. సోమశిలకు వెళదామని నమ్మించి అడవిలోకి తీసుకెళ్లి, గొంతు నులిమి, కత్తితో పొడిచి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెలుగు చూసిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాల మండలం రాయవరం

మిగతా 2లో

## కడియం ఒక అవినీతి తిమింగలం

- కూతురి ఎంపీ టికెట్ కోసమే కడియం పార్టీ మారారని రాజయ్య ఆరోపణ
- విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు పోస్టులు అమ్ముకున్నారని విమర్శ
- విదేశాల్లో ఆస్తులు, బినామీ లావాదేవీలు ఉన్నాయని ఆరోపణలు
- స్పీకర్ వెంటనే కడియం అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్
- తాటికొండ రాజయ్య



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒక అవినీతి తిమింగలమని, ఆయన ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పలేని అయోమయ స్థితిలో ఉన్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య ఎద్దేవా చేశారు. కేవలం తన కుమార్తెకు ఎంపీ టికెట్ ఇప్పించుకోవడం కోసమే శ్రీహరి పార్టీ మారారని, తన రాజకీయ సమాధిని తానే నిర్మించుకున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా ప్రకటించిన కడియం శ్రీహరి, ఇప్పుడు అభివృద్ధి కోసం పార్టీ మారినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. "పదిహేనేళ్ల పాటు మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు గుర్తుకురాని అభివృద్ధి, ఇప్పుడు కొత్తగా గుర్తుకువచ్చిందా?" అని రాజయ్య నిలదీశారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను అభివృద్ధి చేయడం పక్కనపెట్టి, కడియం శ్రీహరి మాత్రమే అభివృద్ధి చెందారని ఆరోపించారు. శ్రీహరి విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలను

మిగతా 2లో




## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..

హైదరాబాద్ :

తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిరదంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. 'కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. %Rఖీజూ% లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడిరది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు.

`రైతుల ముసుగులో ఆందోళనలు..

'రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవరకైనా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.



## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

### భారీగా ఇన్‌ఫ్లో.. తొమ్మిది గేట్ల ఎత్తడంతో సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

శ్రీశైలం, (తెలంగాణ ముచ్చట్లు):

ఎగువ నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. సుంకేశుల, జూరాల నుంచి ఇన్‌ఫ్లో వస్తున్నది. ప్రస్తుతం జలాశయానికి 3,80,415 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. అదే సమయంలో జలాశయం నుంచి తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తడంతో నీరు నాగార్జున సాగర్‌కు వెళ్తున్నది. జూరాల స్పిల్ వే నుంచి 2,67,527 క్యూసెక్కులు.. సుంకేశుల నుంచి 9,039 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే ద్వారా 2,39,868 క్యూసెక్కులు..

మిగతా 2లో



## రేవంత్‌పై ఈగ వాలకుండా బీజేపీ కాపాడుతోంది

- రేవంత్ రెడ్డి, నరేంద్ర మోదీల మధ్య అనేక పోలికలు ఉన్నాయి
- ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారు
- తెలంగాణకు ద్రోహం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటే: కేటీఆర్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో యూరియా కొరత ఒకవైపు ఉంటే, రేవంత్ రెడ్డి మరోవైపు సినిమా వాళ్లతో సమావేశాలు పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. "యూరియా కొరతకు 'ఆపరేషన్ సింధూర్' కారణమని బీజేపీ

మిగతా 2లో

## దూకుడు పెంచిన ఏసీబీ

- అభివృద్ధి పనుల్లో భారీగా పర్సంటేజీల రూపంలో వసూళ్లు
- ఆదాయానికి మించి పెద్ద ఎత్తున ఆస్తులు
- ఒక్కొక్కరి వద్ద వందల కోట్ల స్థిర, చరాస్తులు

2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ ఆత్మకు ప్రతిరూపం ఉస్మానియా

(మొదటి పేజీ తరువాయి)






ఉస్మానియా కోసం వెయ్యి కోట్లు ఖర్చు చేయడానికి ఇబ్బందేమీ లేదు. రాష్ట్రంలో వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల కోసం 20 వేల కోట్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి 500 కోట్లు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, పోలీస్ స్కూల్ కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఉస్మానియా యూనివర్సిటీ కాలగర్భంలో కలవొద్దు. ఈ వర్సిటీ చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలవాలి. ప్రపంచ ప్రమాణాలతో అద్భుతమైన వర్సిటీగా రూపొందించడానికి ఏం కావాలో అడగండి. రాష్ట్ర సాధనలో ముందు భాగంలో నిలబడిన ఈ యూనివర్సిటీని గాలికొదిలేయడం సరికాదు. ఈ యూనివర్సిటీకి మరోసారి వస్తా. ఈసారి ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా సభ పెట్టుకుందాం. యూనివర్సిటీని అభివృద్ధి చేయడంలో నాకు చిత్తశుద్ధి ఉంది. అంచనాలు రూపొందించండి. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక భాగస్వామ్యం తీసుకున్న ఎంతో మంది విద్యార్థులు, నాయకులు ఇక్కడి నుంచి వచ్చిన వారే. తెలంగాణ సమాజానికి సమస్యలున్నా, సంక్షోభం వచ్చినా మొదట చర్చ జరిగేది ఉస్మానియా నుంచే ఆ సమస్య మాది అని భావించేదే ఈ నిలయం. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఉస్మానియాను కాలగర్భంలో కలిపేయాలన్న కుట్ర జరుగుతున్న సందర్భంలో ఈ వర్సిటీకి పూర్వ వైభవం కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం ఆలోచనలు చేశాం. రాష్ట్రంలోని యూనివర్సిటీలు అన్నింటినీ చదువులకే కాకుండా సామాజిక చైతన్య వేదికలుగా మార్చాలన్న ఆలోచనతో నిర్ణయాలు తీసుకున్నాం.

ఉస్మానియా వర్సిటీ 108 ఏళ్ల చరిత్రలో దళితుడు వైస్ చాన్సెలర్ కాలేదు. ప్రస్తుతం వీసీ మొలుగరం గారి నైపుణ్యాన్ని గుర్తించి వీసీగా నియమించాం. అలాగే మిగతా యూనివర్సిటీలు, విద్యా కమిషన్‌కు అలాగే నియమించాం. వర్సిటీలు ఉద్యోగులు, అధికారులను ఉత్పత్తి చేయడానికి మాత్రమే కాకుండా తెలంగాణ పునర్నిర్మాణానికి అవసరమైన మేధాసంపత్తిని అందిస్తుందని ఆశిస్తున్నాం. దేశ జనాభాలో 35 ఏళ్ల లోపు వయసున్న యువత 65 శాతం ఉంది. యువత శాసనసభకు పోటీ చేయాలంటే 25 ఏళ్ల వయ పరిమితిని 21 సంవత్సరాలకు ఎందుకు తగ్గించకూడదో ఆలోచన చేయాలి.

యూనివర్సిటీలు చదువులకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనలకు వేదిక కావాలి. సైద్ధాంతికపరమైన భిన్నాభిప్రాయాలపై చర్చలు జరగాలి. సాంకేతిక పరమైన చర్చలు జరగాలి. వర్సిటీలు, విద్యాలయాల్లో సిద్ధాంతపరమైన పోరాటాలు, సామాజిక చైతన్య ఉద్యమాలు లేని కారణంగా చిన్న చిన్న కాలేజీల్లో కూడా విద్యార్థులు గంజాయి సేవించడం లాంటి వ్యసనాల బారిన పడటానికి దారితీస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పంచడానికి భూములు లేవు. ఖజానాలో ఖాళీగా ఉంది. దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాలకు నా సూచన ఒక్కటే నాణ్యమైన విద్య ఒక్కటే మన తలరాతలను మార్చగలుగుతుంది. చదువుకునే వయసులో ఇతర వ్యాపకాలకు లోనైతే దారితప్పుతాం. విద్యార్థినీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికే ఇక్కడికి వచ్చాను. సమస్యలు పరిష్కరించడానికి వచ్చినప్పుడు వ్యతిరేకించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకున్న వారవుతారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉపాధ్యాయ నియామకాల కోసం కేవలం 55 రోజుల్లో 11 వేల మంది టీచర్లను నియమించాం. వచ్చే ఆరు నెలల్లో ఇంకో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. అధికారం చేపట్టి రెండున్నరేళ్ల కాలం నాటికి లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం. ప్రైవేటు రంగంలో వేల కోట్ల పెట్టుబడులను తేవడమే కాకుండా 1.5 లక్షల ఉద్యోగాలు ప్రైవేటు రంగంలో కల్పించాం.

అపోహలకు లోను కావద్దు. అనుమానాలు ఉంటే నివృతి చేస్తాం. అబద్ధాలను నమ్మకండి. కొందరు జీర్ణించుకోలేక ప్రతిదానికి అడ్డుపడుతున్నారు. అలాంటి వారు తెలంగాణ సమాజానికి ముసుగేసుకున్న చెదల్లాంటి వారు. ఉస్మానియా వర్సిటీని ఉంచకూడదని, ఎవరూ చదువుకోవద్దని కోరుకునే వారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలంటే మీరంతా చదువుకోవాలి. చదువు ఒక్కటే ఈ సమాజాన్ని మార్చగలదు..అని ముఖ్యమంత్రి సవివరంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, పలువురు ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సెలర్లు, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవిలోకి తీసుకెళ్లి భార్యను హత్య చేసిన భర్త

(మొదటి పేజీ తరువాయి)




గ్రామానికి చెందిన శ్రీశైలంకు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోటూర్‌కు చెందిన శ్రావణి (27)కి రాంగ్ నంబర్ ద్వారా పరిచయం ఏర్పడిరది. అది ప్రేమగా మారి 2014లో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. అయితే, పెళ్లయిన కొంతకాలానికే శ్రావణి తన అక్క భర్తతో వెళ్లిపోయింది. ఏడాది క్రితం తిరిగి రావడంతో శ్రీశైలం ఆమెను మళ్లీ చేరదీశాడు. అయితే అప్పటి నుంచి శ్రావణి ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం, చాటింగ్ చేయడం శ్రీశైలం గమనించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. పద్ధతి మార్చుకోవాలని భర్త ఎన్నిసార్లు చెప్పినా ఆమె వినకపోవడంతో, ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు.

పథకం ప్రకారం, సోమశిలకు వెళ్దామని చెప్పి శ్రావణిని బైక్‌పై ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ సమీపంలో సీతాఫలం పండ్లు ఉన్నాయని చెప్పి ఆమెను అడవిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె చున్నీతోనే మెడకు బిగించి గొంతు నులిమాడు. అనంతరం వెంట తెచ్చుకున్న కత్తితో పలుమార్లు పొడిచి చంపేశాడు. ఆ తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయాడు. మరోవైపు, తన కూతురు కనిపించడం లేదంటూ శ్రావణి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ మొదలుపెట్టిన కొద్దిసేపటికే శ్రీశైలం తానే పోలీసుల ఎదుట లొంగిపోయి నేరాన్ని అంగీకరించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కడియం ఒక అవినీతి తిమింగలం

(మొదటి పేజీ తరువాయి)



అమ్ముకున్నారని, కాంట్రాక్టర్ల నుంచి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. అంతేకాకుండా, విదేశాల్లో ఆస్తులు కూడబెట్టారని, హైడల్ ప్రాజెక్టులను అమ్ముకున్నారని, బినామీ పేర్లతో ఆయనకు భారీగా ఆస్తులున్నాయని ఆరోపించారు. టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారుతానంటూ కేసీఆర్‌ను సైతం కడియం బ్లాక్‌మెయిల్ చేశారని రాజయ్య వ్యాఖ్యానించారు.

ఫిరాయింపుల విషయంలో స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని రాజయ్య డిమాండ్ చేశారు. ''జస్టిస్ బీఆర్ గవాయ్ మూడు నెలల గడువు ఇచ్చారు. స్పీకర్ రాజ్యాంగాన్ని గౌరవించి, అంబేద్కర్ మీద గౌరవం ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు వింటే స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లే అవుతుంది'' అని హెచ్చరించారు. కడియం శ్రీహరికి ప్రజలు కచ్చితంగా కర్రుకాల్చి వాత పెడతారని రాజయ్య జోస్యం చెప్పారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)



విద్యుత్ ఉత్పత్తి ద్వారా 62,162 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.90 అడుగుల మేర నీరుందని అధికారులు పేర్కొన్నారు. పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యం 269.750 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 215.800 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం కుడి ఎడమ గట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. కుడి గట్టులో 26,847 క్యూసెక్కులు.. ఎడమ గట్టులో 35,315 క్యూసెక్కుల వరద సాగర్ వైపు వెళ్తోందని వివరించారు.

# దూకుడు పెంచిన ఏసీబీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఆఫీసర్ హోదా, లక్షల్లో జీతం. అయితేనేం కక్కుర్తి. ఇంకా ఇంకా సంపాదించాలన్న దురాశ. తరతరాలకు సరిపడా కూడబెట్టాలన్న చెడుబుద్ధి. ఇదీ రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు అధికారులు, సిబ్బంది తీరు. పనుల కోసం తమ వద్దకు వచ్చే వారిని లంచం కోసం జలగల్లా పీడిస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే పనులు, బిల్లులు ఎక్కడికక్కడా ఆపేస్తున్నారు.

ఇటీవల తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసిన పలువురు లంచగొండి అధికారులు లంచాల సొమ్ముతో సంపాదించిన ఆస్తులు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక్కొక్కరి ఆస్తుల విలువ వందల కోట్లు ఉండడం అడ్డూ అదుపు లేని వారి అవినీతికి పరాకాష్టగా నిలుస్తోంది. పట్టుబడుతున్న వారు కొందరే ప్రభుత్వ శాఖల్లో తిష్ఠ వేసుకున్న అవినీతి అనకొండలు ఇంకా ఎందరో ఉన్నారు. ఈ నేపథ్యంలో అవినీతి అధికారులు, సిబ్బంది వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వరుస దాడులు చేయిస్తూ వారిని కటకటాల వెనక్కి పంపిస్తోంది. ఇటీవల కాలంలో అవినీతి నిరోధక శాఖకు పట్టుబడుతున్న కొందరు ప్రభుత్వ అధికారుల ఆస్తులను చూస్తే వీరు వెలగబెడుతున్నది నిజంగా ప్రభుత్వ ఉద్యోగమా లేక కార్పొరేట్ కంపెనీలను నడుపుతున్నారా అనే సందేహం రాక మానదు. అంతలా ఉంటున్నాయి వీరి ఆస్తులు. లంచావతారులపై ఫిర్యాదుల ఆధారంగా నిఘా ఉంచుతున్న ఏసీబీ వారిని వలపన్ని పట్టుకుంటోంది.

ఈ అక్రమార్కుల ఇళ్లల్లో సోదాలు జరిపి ఆదాయానికి మించి ఆస్తులు ఉంటే అరెస్టు చేసి జైలుకు పంపుతోంది. 2024లో ఏసీబీ 11 మంది అధికారులపై ఆదాయానికి మించి ఆస్తుల కేసులు నమోదు చేయగా వారి వద్ద గుర్తించిన అక్రమార్జన విలువ అక్షరాల వంద కోట్లు. అనధికారికంగా ఈ ఆస్తుల విలువ సుమారు వెయ్యి కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఏసీబీ అధికారుల అంచనా. ఈ ఏడాది ఇప్పటి వరకు నమోదైన ఆరు కేసులలో గుర్తించిన సొత్తు అనధికారికంగా రూ. 500 కోట్ల వరకు ఉంటుందని భావిస్తున్నారు. గత కొంతకాలంగా ఏసీబీ దూకుడుగా అవినీతి తిమింగలాలపై కొరడా ఝళిపిస్తోంది. దాడి చేసి పట్టుకునే ట్రాప్ కేసులతో పాటు అడ్డగోలుగా అక్రమార్జన చేస్తున్న వారిపై నిఘా పెట్టి ఆదాయానికి మించి ఆస్తులు ఉంటే కేసులు నమోదు చేస్తోంది. గత ఏడాది 129 ట్రాప్ కేసులు, 11 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదు చేశారు. ట్రాప్ కేసులలో బాధితుల నుంచి లంచావతారాలు తీసుకుంటున్న సొమ్మును మాత్రమే పట్టుకుంటున్నారు. గత ఏడాది ఈ విధంగా రూ. 82 లక్షల 78 వేలను పట్టుకున్నారు. విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావుపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదు చేసిన ఏసీబీ ఆయన నివాసంతో పాటు బంధువులు, కుటుంబసభ్యుల నివాసాలు సహా మొత్తం 11 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేసింది. ఆయనకు ఆదాయానికి మించిన ఆస్తులు భారీగా ఉన్నట్లు గుర్తించింది. కొండాపూర్‌లో విల్లా, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, బేగంపేట, కోకాపేట్‌లో ఫ్లాట్?లు, హైదరాబాద్‌లో వాణిజ్య భవనం, జహీరాబాద్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టు, వరంగల్‌లో 11 ఎకరాల వ్యవసాయ భూమి, హైదరాబాద్‌లో నాలుగు ఇంటి ఖాళీ స్థలాలు, మోకిలాలో 6500 చదరపు గజాల ఖాళీ స్థలం, ఖరీదైన బెంజ్ కారు ఏసీబీ అధికారుల దాడుల్లో బయటపడ్డాయి. వీటి విలువ మార్కెట్ రేటు ప్రకారం దాదాపు రూ.150 కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది.

## రేవంత్‌పై ఈగ వాలకుండా బీజేపీ కాపాడుతోంది

(మొదటి పేజీ తరువాయి)



ఎంపీలు చెబుతున్నారు. అందుకే చైనా నుంచి ఎరువులు రాలేదని అంటున్నారట. అసలు మనకు చైనాతో యుద్ధం జరిగిందా? రేవంత్‌పై ఈగ వాలకుండా బీజేపీ కాపాడుతోంది'' అని కేటీఆర్ ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి, నరేంద్ర మోదీల మధ్య అనేక పోలికలు ఉన్నాయని, ఇద్దరూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ''ఒకరు బడా మోదీ, మరొకరు చోటా మోదీ. ఇద్దరూ కలిసి పని చేస్తున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహార శైలి చూస్తుంటే, ఆయన రేపో మాపో మోదీతో కలిసిపోవడం ఖాయం అనిపిస్తోంది. దీనివల్ల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకే పెద్ద దెబ్బ తగులుతుంది,'' అని కేటీఆర్ విశ్లేషించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా ఎనిమిది చొప్పున ఎంపీ స్థానాలను పంచుకున్నారని ఆయన విమర్శించారు.

రేవంత్ రెడ్డి హామీల వైఫల్యాలపై బీజేపీ ఎంపీలు ఏనాడు ప్రశ్నించడం లేదని, కానీ రేవంత్‌కు రక్షణగా కేసీఆర్‌పై మాత్రం విమర్శలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. అమృత్ స్కాం, హెచ్‌సీయూ భూముల స్కామ్‌లపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటేనని కేటీఆర్ అన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, విభజన హామీలు అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని పేర్కొన్నారు. లక్షల ఉద్యోగాలు కల్పించే ఐటీఐఆర్ ప్రాజెక్టును బీజేపీ రద్దు చేసిందని, హైదరాబాద్‌లోని డిఫెన్స్ కారిడార్‌ను కాదని బుందేల్‌ఖండ్‌కు తరలించిందని ఆరోపించారు. కేన్స్, మైక్రాన్ వంటి సంస్థల రూ. 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులను కూడా గుజరాత్‌కు తరలించారని ఆయన వివరించారు.

పారిశ్రామిక రంగంలో అన్యాయం, విద్యా, సాగునీటి రంగాల్లో బీజేపీ తీవ్ర మోసం చేసిందన్నారు. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాల, మెడికల్ కాలేజీ, ఐఐఎం వంటి విద్యా సంస్థలను కూడా బీజేపీ ఇవ్వలేదని కేటీఆర్ గుర్తు చేశారు. అలాగే, పసుపు బోర్డును చిన్న రూమ్‌కు పరిమితం చేసిందని, కాళేశ్వరం, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు జాతీయ హోదా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో చెప్పిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అందరినీ మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేసి ప్రజలు తమ తీర్పు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక









# ఏ ఎస్ రావు నగర్‌లో మెడికోవర్ క్లినిక్‌ల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే బండారి

## అధునాతన సూపర్ స్పెషాలిటీ సేవలతో

**ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా ఉప్పల్ నియోజక వర్గంలోని ఏ ఎస్ రావు నగర్‌లో మెడికోవర్ హాస్పిటల్స్ కొత్త క్లినిక్‌లను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.కార్డియాలజీ,
న్యూరాలజీ, పల్మనాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ విభాగాలతో ఈ క్లినిక్ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించనుంది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "ప్రాంతీయులకు ఇంటి వద్దే అధునాతన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మెడికోవర్ ఈ క్లినిక్‌ను ప్రారంభించడం ప్రశంసనీయం" అన్నారు. కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష మాట్లాడుతూ, "ప్రాంత ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందించేందుకు ఈ క్లినిక్ ఎంతో తోడ్పడుతుంది" అన్నారు.
బీఆర్‌ఎస్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎఎస్ రావు నగర్ ప్రజలకు వైద్య సదుపాయాలు లభిస్తాయి" అన్నారు.మెడికోవర్ హాస్పిటల్స్ బిజినెస్ ఆపరేషన్స్ చీఫ్ మహేష్ దేగ్లూర్కర్ మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి, రోగులకు అనుకూలంగా తీసుకురావడం మా లక్ష్యం. ఈ క్లినిక్ ప్రారంభం ఆ దిశగా మరో ముందడుగు" అన్నారు.హైదరాబాద్‌లో కమ్యూనిటీ హెల్త్‌కేర్‌ను బలోపేతం చేయాలనే మెడికోవర్ లక్ష్యంలో ఈ కొత్త క్లినిక్ ఒక కీలకమైన భాగంగా నిలుస్తుందని తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి దంపతులు

**ఉప్పల్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం సుభాష్ రెడ్డిని ప్రత్యక్షంగా కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి, కంది ఆగి రెడ్డి, ఆకారపు అరుణ్, తెల్కల మోహన్ రెడ్డి, రమేష్ నాయక్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డివిజన్ కన్వీనర్‌గా సతీష్ బాబు

**ఏ ఎస్ రావు నగర్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను సమన్వయం చేయడానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డా. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కన్వీనర్‌గా నీరుకొండ సతీష్ బాబును ఏకగ్రీవంగా నియమించారు. సమావేశానికి సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో పాటు సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు. డివిజన్ స్థాయిలో ఉత్సవాల నిర్వహణ కోసం కన్వీనర్‌గా నియమితులైన సతీష్ బాబు అనుభవం మరియు సేవాభావంతో ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.
సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు: రాఘవరెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, రమేష్ యాదవ్,వెంకట హరి, రాములు యాదవ్, సీతారాం రెడ్డి, తాడూరి గగన్ కుమార్, కుమారస్వామి, వెంకటాచలం, సతీష్ రెడ్డి,కిషోర్ చారి, సందీప్ చారి, సోమేష్ నాయుడు, సంధ్యారెడ్డి, నర్సిరెడ్డి, రమాదేవి, శివ కామేశ్వరి, శివానంద్, గోబేరు రమేష్, వెంకటేశ్వరరావు, పవన్, నాగరాజు, అప్పి, దశరథ్, ప్రభాకర్ తదితరులు. సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల కోసం మండపాల ఏర్పాటు, భక్తుల రాకపోకల సౌకర్యం, శుభ్రతా చర్యలు, పోలీస్ భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది.కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సతీష్ బాబు మాట్లాడుతూ ఉత్సవాలను శోభాయమానంగా, భక్తి భరితంగా, సామాజిక సమైక్యతతో నిర్వహించేందుకు అన్ని విభాగాలతో సమన్వయం చేస్తామని తెలిపారు.



# నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగిలిగుండా గ్రామంలో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నాగలిగొండ గ్రామపంచాయతీ సెక్రెటరీ కవిత మరియు నాగిలిగుండ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రజల అవసరాలను తగిన విధంగా నీటి సౌకర్యాలను అందించే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన నాగులమీర ను అభినందించారు. కార్యక్రమంలో గడ్డం శ్రీను, కొంగర రాము, ఏపూరి రవీంద్రబాబు, జమ్ముల కృష్ణారెడ్డి, మద్దిన్ని లక్ష్మయ్య, షేక్ చిన్న జాన్, మౌలి సాబ్, పంది పుల్లయ్య, చాట్ల బాబు, కొనకంచి నరసయ్య,



షేక్ మదర్ సాహెబ్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, కామిటేటివ్ ఇంగ్లీష్ శిక్షణ

**సత్తుపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**


సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కామిటేటివ్ ఎగ్జామ్స్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. రెండు నెలలపాటు సత్తుపల్లిలో నిర్వహించనున్న ఈ శిక్షణ ద్వారా నియోజకవర్గంలోని విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశం పొందనున్నారు.
ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఈరోజు పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ యుగంలో ఇంగ్లీష్ భాషలో దిట్ట కావడం అత్యవసరం. మన నియోజకవర్గ యువతకు మెరుగైన భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.
ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు మరియు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే.!

**సోయం వీరభద్రం**

**అశ్వారావుపేట, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం ప్రభుత్వ క్రీడా ప్రాంగణంలో ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు బహుమతి ప్రదానోత్సవం సోమవారం జరిగింది.
ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్‌ఎస్ నాయకుడు సోయం వీరభద్రం మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, రెండింటినీ సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడలు దైనందిన జీవితంలో మనసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఆయన టోర్నమెంట్ నిర్వహణకు 10 వేల రూపాయలు, మూడవ స్థానం సాధించిన దుమ్ముగూడెం జట్టుకు 2 వేల రూపాయలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జునరావు, కంధిమల్ల శోభన్‌రావ్, అంకత్త ఉమామహేశ్వరరావ్, జలగం శ్రీను, రావుల శ్రీనివాసరావు, శ్రీరాముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జి జి కన్వెన్షన్ హాల్ ఘనంగా ప్రారంభం!



**కుషాయిగూడ, ఆగస్ట్ 25 (తెలంగాణ ముచ్చట్లు)**

మేడ్చల్ జిల్లా, ఉప్పల్ నియోజక వర్గం, కాప్రా సర్కిల్ లో కుషాయి గూడ పట్టణంలో కొత్తగా నిర్మితమైన జి జి కన్వెన్షన్ హాల్‌ను ఏ ఎస్ రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే ఈ హాల్ అందుబాటులోకి రావడం గర్వకారణమనితెలిపారు."మహిళలే రాబోయే రోజుల శక్తి"కార్యక్రమంలో మాట్లాడిన కార్పొరేటర్ శిరీష, కన్వెన్షన్ నిర్వాహకురాలు సబితా రెడ్డిను అభినందిస్తూ, "మహిళలే రాబోయే రోజుల శక్తి. పట్టణ ప్రజలకు సౌకర్యవంతంగా, అందుబాటులో ఉన్న ఈ కన్వెన్షన్ హాల్ ప్రత్యేక గుర్తింపును తెస్తుంది" అని అన్నారు. ప్రముఖుల హాజరు ఈ ప్రారంభోత్స వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రభా చౌదరి, గుత్తికొండ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆనందం పట్టణానికి చేరువలో, అందుబాటులో ఉండే ఈ ఫంక్షన్ హాల్ వలన వివాహాలు, సమావేశాలు, సాంస్కృతిక వేడుకలు కనివినీ ఎరగని రీతిలో జరపవచ్చని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రారంభోత్సవం సందడి మధ్య జి జి కన్వెన్షన్ హాల్ కుషాయిగూడకు నూతన అందాన్ని అందించింది!



# నల్ల చెరువు కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలని సూచన

## అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును తక్షణమే అందుబాటు లోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సూచించారు. కొలనును శుభ్రపరిచి, తాజా నీటితో నింపి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.సోమవారం రోజు రజితపరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్శనలో డిఈ వెన్నెల్లా గౌడ్, ఏఈ రాజ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ నాగరాజు, శానిటేషన్ డిఈ చందన, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, సల్లా ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, జనగాం రామకృష్ణ, బుసం రఘునాథ్ రెడ్డి, గౌరిగే మహేష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్, వర్కల మధన్ గౌడ్, తోకట రాజు, బకారం అరుణ్, కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా, చింతకింది శ్రీనివాస్, మల్లికార్జున, ప్రశాంత్ రెడ్డి, బట్కర్ కుమార్, రంగుల శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

## తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

**సత్తుపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం క్లబ్ గౌరవ సలహాదారు మునుకూరి అప్పిరెడ్డి కుమార్తె, అల్లుడు (ఎన్ఆర్ఐలు) సహకారంతో నిర్వహించారు.


ఈ సందర్భంగా ప్రధాన అతిథులుగా తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, ట్రైనీ ఎస్ఐ బానోతు వెంకటేష్, ఈవో కృష్ణారావు పాల్గొని దాదాపు 150కి పైగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యుల వివరాలతో రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

అధికారులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయం, సమాజంలో ఇలాంటి ఆలోచన విస్తరించాలని పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ఎన్.ఆర్.ఐ దాతల సహకారంతో మహోన్నతమైన ఈ కార్యక్రమం చేయడం క్లబ్ సభ్యులకు ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాగే ముందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రానున్న రోజుల్లో తల్లాడ ప్రెస్ క్లబ్ సేవా కార్యక్రమాలకు కేరాఫ్‌గా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుగ్గదేవర అజయ్‌కుమార్, షేక్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, ఉపాధ్యక్షులు గురజాల నారాయణరావు, షేక్ మేహరాజ్, సహాయ కార్యదర్శులు రుద్రాక్ష నరసింహచారి, అద్దంకి సురేష్, ప్రచార కార్యదర్శి గొడ్ల శ్రీనివాసరావు, కోశాధికారి గొల్లమందల నాగబాబు, ఉప కోశాధికారి మేడి రాంబాబు, క్లబ్ సభ్యులు శిలం కరుణాకర్ రెడ్డి, మేడి యాకూబ్, తేలూరి చిన్న ఏసు, అద్దంకి ప్రసాద్, గుమ్మా నరేష్, షేక్ సైదా, మేడి బసవయ్య, పున్నం శ్రీనివాసరావు, ఇస్నేపల్లి బాబురావు, వెంకటకృష్ణ, తాళ్ల కరుణాకర్, తోట నవీన్, పూల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.





## టిఎంజెఎఫ్ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన

# నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్

**హనుమకొండ,ఆగస్టు25(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ (టిఎంజెఎఫ్) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ సోమవారం హనుమకొండలో టిఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లెపాక రాజేష్, జిల్లా అధ్యక్షులు సందెలా రాజులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీకాంత్, ఫోరమ్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని తెలిపారు. టిఎంజెఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయి నేతల మార్గదర్శకత్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టిగా కృషి చేస్తానని అన్నారు.అలాగే, మీడియా రంగంలో మాదిగ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను వెలుగులోకి తేవడమే కాకుండా, వారికి కావాల్సిన అవకాశాలు, అవకాశాల సాధనలో ఫోరమ్ వంతు పాత్ర పోషించడానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం వారు శ్రీకాంత్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిఎంజెఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.





## సత్తుపల్లి, వేంసూరులో పరామర్శల కార్యక్రమాల్లో పాల్గొన్న

# మంత్రి తుమ్మల, డాక్టర్ మట్టా దయానంద్

**సత్తుపల్లి, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

సోమవారం సత్తుపల్లి పట్టణం మరియు వేంసూరు మండల పరిధిలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పలు పరామర్శల కార్యక్రమాలలో పాల్గొన్నారు.

సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం వీధి బాలవాడలో డోనవల్లి రఘు తల్లిగారు అన్నపూర్ణ మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విజేత ఆసుపత్రి వీధిలో సీనియర్ నాయకుడు కొత్తూరు ప్రభాకర్ రావు చెల్లెలు ఆలమూరి లలితకుమారి దశదిన కర్మలో పాల్గొన్నారు.

వేంసూరు మండలంలోని అడవి రామన్నపాలెం గ్రామంలో దొడ్డా గణపతి రెడ్డి, ఎలకపూడి బాబు రావు మేనల్లుడు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కల్లూరు గూడెం గ్రామానికి వెళ్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు గంగరాజును పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమాలలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ సంఘం అధ్యక్షుడు దోమ ఆనంద్, గాదె చెన్నారావు, శివా వేణు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## యూరియా సరఫరా పెంచి

# కొరత నివారించాలి

### ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండవర్తి గోవిందరావు

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా పెంచి రాష్ట్రంలోని కొరతని నివారించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో యూరియా కొరతపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండవర్తి గోవిందరావు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమవడంతో వర్షాలు కూడా సమృద్ధిగా కురవడంతో రైతులు యూరియా వాడకం విరివిగా పెరిగిందని యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరుతూ ప్రధాని మోడీ కేవలం ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి రైతులకు అవగాహన కల్పించకుండా రాష్ట్రాలకు కేటాయింపుల్లో 30శాతం తగ్గించి సరఫరా చేయడం వల్లే నేడు ఈ పరిస్థితి ఏర్పడి రైతులు ఆందోళనకు గురవుతన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని తక్షణమే యూరియా సరఫరా పెంచాలన్నారు. రామగుండం ఫ్యాక్టరీని తెరిచి ఎరువుల సరఫరా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, గౌరవ అధ్యక్షులు ఏపూరి రవింద్రబాబు, జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జునరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకేఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వెంగళరావు, నాయకులు కొండపర్తి బాలాజీ, కన్నెబోయిన నర్సింహారావు, గోగుల ఆది, సింగారపు సత్యనారాయణ, అబ్బూరి మహేష్, మార్గం శ్రీను, కొల్లి రవి మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ తదితరులు పాల్గొన్నారు

## అరుదైన స్విమ్మర్లను అభినందించిన

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం

**కాప్రా, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ స్థాయి స్విమ్మర్లు క్వీని విక్టోరియా గంధం, స్టీఫెన్ కుమార్ గంధంల ప్రతిభను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం ఘనంగా అభినందించారు.

తల్లి-కొడుకులైన ఈ ఇద్దరూ తమ ప్రతిభతో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకోవడంతో పాటు, ఆసియా గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకున్నారు. ఇంగ్లీష్ చానెల్‌ను ఈదిన తొలి తెలుగు మహిళగా క్వీని విక్టోరియా చరిత్ర సృష్టించడం, రామసేతును విజయవంతంగా ఈదడం వంటి అరుదైన విజయాలను సాధించారు.



త్వరలో అమెరికాలోని కాథలినా చానెల్‌ను ఈదేందుకు సిద్ధమవుతున్న ఈ తల్లి-కొడుకులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని నాగరి ప్రీతం హామీ ఇచ్చారు. "ఇటువంటి ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యమంత్రికి నివేదించి తగిన ఆర్థిక సాయం అందిస్తాం" అని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న వీరికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.

"రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం మాకు ప్రేరణనిస్తోంది. ప్రపంచ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి గొప్ప పేరు తెస్తాం" అని క్వీని విక్టోరియా గంధం, స్టీఫెన్ కుమార్ గంధం ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్ బాబు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన సిపిఐ(ఎం) పోరాటం

## గంధం టవర్స్ వద్ద డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభం



**ఖమ్మం బ్యూరో ,ఆగస్ట్ 25( తెలంగాణ ముచ్చట్లు)**

వైరా మున్సిపాలిటీలో మౌలిక సమస్యలు పరిష్కరించాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మే 24, 2025న వైరాలో మెగా జాబ్ మేళా సందర్భంగా వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సిపిఐ(ఎం) పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో సిపిఎం బృందం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా వైరా నుంచి తల్లాడ వైపు వెళ్ళు జాతీయ రహదారి ప్రక్కన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. అందులో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించి బ్రాహ్మణపల్లిలో ఉన్న గ్రంథం టవర్స్ నుండి టీఎస్ కాంప్లెక్స్ వరకు డ్రైనేజీను మంజూరు చేయటం జరిగింది. డ్రైనేజీ నిర్మించేందుకు రెండు నెలల క్రితమే 33 లక్షల రూపాయల నిధులు కూడా మంజూరు చేశారు. మంజూరైన నిధులతో పనులు చేపట్టేందుకు అవసరమైన కాంట్రాక్టు ప్రక్రియను పూర్తి చేశారు. కానీ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించలేదు. నిధులు మంజూరు అయినా డ్రైనేజి నిర్మాణం పనులు ప్రారంభించకపోవడంతో గంధం టవర్స్ వద్ద జాతీయ రహదారిపై మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతూ ప్రజల అనారోగ్యానికి గురి కావడంతో బ్రాహ్మణపల్లి సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వెంటనే డ్రైనేజీ పనులు ప్రారంభించాలి, మురుగు నీరు తొలగించాలని, ప్రజల ఆరోగ్యం కాపాడాలని ఆగస్టు 19న ఆందోళన చెపట్టినారు. నవతెలంగాణ పత్రికలో "జాతీయ రహదారిపై మురికి కంపుకు మోక్షం ఎప్పుడు..?" కథనం కూడా ప్రచురితమైనది. ఫలితంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే సోమవారం డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించారని పార్టీ పట్టణ నాయకులు కొంగర సుధాకర్ తెలిపారు. ఈ పోరాటానికి పార్టీ డివిజన్, పట్టణ నాయకత్వం మద్దతు ఇచ్చారని తెలిపారు. పోరాటం ఫలించి డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ పోరాటంలో సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, గ్రామ శాఖ కార్యదర్శి, పట్టణ నాయకులు పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, వేల్పుల రాములు, చావా కళావతి, చిట్టోజు నాగేశ్వరరావు, గుత్తా వాసుదేవరావు, కొంగర నాగేశ్వరరావు, కొంగర విమల పాల్గొన్నారు.



## చందమామ ది ప్లే స్కూల్ ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్

**మీర్పేట్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్, ఫేస్ వన్ చౌరస్తాలో ప్రియా నాయుడు స్థాపించిన చందమామ ది ప్లే స్కూల్ను సోమవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, స్థానిక కార్పొరేటర్ జెర్రీపోతుల ప్రభుదాస్ ప్రధాన అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్కూల్‌ను ప్రారంభించారు.

ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, "చిన్న పిల్లలకు తల్లిదండ్రుల్లా ప్రేమతో విద్యాబోధన చేయడం ఒక గొప్ప సేవ. ఈ బిజీ షెడ్యూల్‌లో తల్లిదండ్రులు పిల్లలను స్కూల్లో వదిలి వెళ్ళినప్పుడు టీచర్లు వారిని ఆటలు, పాటలతో చదువు నేర్పడం ప్రశంసనీయమైన పని" అన్నారు.

స్కూల్ కరెస్పాండెంట్ ప్రియా నాయుడు మాట్లాడుతూ, "ఈ స్కూల్‌లో 100 మంది పిల్లల సామర్థ్యం ఉంది. తల్లిదండ్రులు మా మీద నమ్మకం ఉంచి అడ్మిషన్ తీసుకుంటే, మేము పిల్లలను తల్లిదండ్రుల్లా తీర్చిదిద్దుతాం. అనాధ పిల్లలకు మరియు ఆర్థికంగా బలహీనులైన వారికి పది మందికి ఉచిత ప్రవేశం, రాయితీలు కల్పిస్తాం" అని తెలిపారు.పిల్లలకు సమయానికి ఆహారం, నిద్ర, పాటలు, ఆటలతో పాటు ప్రాథమిక విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, రోహిన్, స్కూల్ సిబ్బంది, డివిజన్‌కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. వారందరికీ ప్రియా నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనాబ్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ కన్నుమూత

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**



జనాబ్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ ఇక మన మధ్య లేరు. ఆగస్టు 25న ఆయన ఎఐజి హాస్పిటల్, గచ్చిబౌలీలో తన చివరి శ్వాస విడిచారు. అబ్దుల్‌కరీమ్ బాబుఖాన్ గారి కుమారుడు మరియు బషీర్‌ఉద్దీన్ బాబుఖాన్ సోదరుడు జనాబ్ గియాస్‌ఉద్దీన్ బాబుఖాన్ ఒక గొప్ప సంస్కర్త గా ప్రసిద్ధి పొందారు. ఆయన హైద్రాబాద్ జకాత్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు బాబుఖాన్ చెరిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడిగా వ్యవహరించి, కేవలం హైదరాబాద్‌లోనే కాదు, భారతదేశమంతటా ఒక విద్యా మరియు సామాజిక విప్లవాన్ని తీసుకువచ్చారు.

ఆయన వేలాది పేద విద్యార్థులు, ప్రతిభావంతులు ఉన్న విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి, ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పించారు. తన 32 ఏళ్ల దాతృత్వ సేవల్లో ఆయన లక్షలాది పేదలకు ఆర్థిక సహాయం చేశారు. కెస్రా, చెరూకుపల్లి, బొడ్డు పల్లె, యువత బిడ్డల పునరావాస కేంద్రాలు వంటి గ్రామాలలో అనేక పాఠశాలలు, హాస్టళ్లను ప్రారంభించారు. ఆయన సహాయంతో అనేక పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. ఆయన ప్రారంభించిన ఐడియల్ సిస్టర్స్ రెసిడెన్షియల్ స్కూల్, బహదూర్‌పురా, హైదరాబాద్ మరియు ఇంటర్నేషనల్ స్కూల్, షేఖ్‌పేట నేడు తెలంగాణ ప్రభుత్వ విద్యా చరిత్రలో ఒక ప్రధాన అధ్యాయం అయ్యాయి. విద్యా మరియు సామాజిక రంగాల్లో ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం

### ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

**చిల్కానగర్, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్‌కు చెందిన ఈ దనూరు రవీందర్ గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రవీందర్ గౌడ్ వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఈ చెక్కు మంజూరు చేయబడింది.

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ గౌడ్ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్, రవీందర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, చర్యల శ్రీనివాస్, అశోక్ చారి, హమీద్, ఎం.డి. షఫీ, సకినాల ప్రసాద్, నర్సింగ్ నేత కుమార్, శ్యామ్, బాలు, సకినాల చందు, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.






## పెద్దమందడిలో బీజేపీ నిరసన ధర్నా

### పెద్దమందడి–వనపర్తి రహదారి అస్తవ్యస్తం.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు.. బీజేపీ నాయకులు

**పెద్దమందడి, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది. మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. పెద్దమందడి నుండి వనపర్తి జిల్లా కేంద్రానికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. వెంటనే డబల్ బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తరువాత సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్ సరస్వతి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బిజెపి మండల ఇన్చార్జి శ్రీశైలం, మండల ప్రబారి బచ్చు రాము, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త కాపు శివారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి కె. తిరుపతయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధమ్మ, మండల ప్రధాన కార్యదర్శి సుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి మండల ఉపాధ్యక్షులు చిన్న గుంట రాములు, వెంకటేష్, మండల కార్యదర్శి బాలరాజు, చుక్క నరేష్, మండల యువమోర్చా అధ్యక్షులు రుక్మారెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, స్వాతి రెడ్డి, విట్టల్ రెడ్డి, అశోక్, బాలరాజు, సుక్క శివకుమార్, కిషన్ నాయక్, శంకర్ గౌడ్, రమేష్ గౌడ్, కావలి ఆంజనేయులు, బాబన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ అకాడమీలపై చర్యలు తీసుకోవాలి...

**అనుమతులు లేకుండా ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలు..**
**అకాడమీల పై చర్యలు తీసుకోవాలి ..**
**డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్**

**ఖమ్మం బ్యూరో , ఆగస్టు25 (తెలంగాణ ముచ్చట్లు)**

భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న అకాడమీలపై చర్యలు తీసుకోవాలని స్థానిక బ్యాంకు కాలనీ డిఎమ్ జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు, కాసేపు విద్యార్థి సంఘ నాయకులకు అకాడమీ యాజమాన్యాలకు మధ్య వాగ్వాదా నెలకొంది. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి మాళోత్ శాంతి కుమార్, రాష్ట్ర అధ్యక్షులు బి.వీరభద్రం, రాష్ట్ర కోశాధికారి గుగులోత్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో అనేక నీట్ కోచింగ్ సెంటర్లు వేరు వేరు అకాడమీల పేరుతో నిర్వహిస్తూ లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూళ్ళు చేస్తున్నారనీ, ఆయా కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇదే అదునుగా భావించిన కోచింగ్ సెంటర్ల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్రమైన ఒత్తిడులకు గురిచేస్తూ ఫీజులు చెల్లించాలని జలగల్లాగా పట్టి పీడిస్తున్నారనీ, ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని అకాడమీలు ఇతర కళాశాలల పేరుతో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేసి బాహ్యటంగా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారని, అకాడమీలలో నీట్ కోచింగ్ పొందే విద్యార్థులలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న వారే ఎక్కువ అనీ, అక్కడ కోచింగ్ పొందే విద్యార్థులకు తాము ఏ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ పొందారో తెలియదనీ, కనీసం తమ కళాశాల పేరేంటో తెలియదనీ, అడ్మిషన్ల చేర్పింపు సమయంలో తమకు అన్ని రకాల అనుమతులు ఉన్నట్లు నమ్మబలికి చివరికి ఏదో ఓ కళాశాల పేరుతో అడ్మిషన్ చేస్తారనీ, విద్యార్థులను, తమ తల్లిదండ్రులను మోసగించే ఇటువంటి చర్యలు ఎలా చట్టబద్ధమైనవో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులే సమాధానం చెప్పాలని కోరారు. లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్, క్రాష్ కోర్స్, లియో, ఎయిమ్స్ , జిప్మర్, నీట్ 20 స్పెషల్ ఫోకస్డ్ బ్యాచ్ పేరుతో, టాప్ మార్కులు, సింగిల్ డిజిట్, డబుల్ డిజిట్, ట్రిపుల్ డిజిట్ ర్యాంకుల పేరుతో తల్లిదండ్రులను ప్రైవేట్, కార్పొరేట్ మాయాజాలంలోకి దింపి లక్షల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారన్నారని వారు ఆరోపించారు.ఖమ్మం పట్టణంలో శ్రీచైతన్య, నారాయణ, డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఎలైట్ మెడికల్ అకాడమీ, ఆకాష్, శ్రీ వైవిధ్య మెడికల్ అకాడమీ, ప్రజ్ఞ, ఫిజిక్స్ వాలా, పిటిఆర్ ఆర్యభట్ట, రైట్ వే కోచింగ్ సెంటర్లు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయన్నారు. తక్షణమే అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లపై, ఈ వ్యవహారంలో భాగమైన కళాశాలలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి తగు చర్యలు తీసుకోవాలనీ, కోర్సు పూర్తైనా విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా, డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కోచింగ్ సెంటర్లలో చదివే విద్యార్థులు కొందరు ప్రభుత్వం ఇచ్చే ఉపకారవేతనాలకు దూరమవుతున్నారనీ, కొందరి విద్యార్థుల ఉపకార వేతనాలు అడ్మిషన్ ఇచ్చిన కళాశాలలే లాగేసుకుంటున్నాయనీ, తక్షణమే జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి స్పందించి తప్పుడు పద్ధతుల్లో నిర్వహిస్తున్న అకాడమీలపై, ఇంటర్మీడియట్ కళాశాలలపై తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని, అధిక మొత్తంలో ఫీజుల వసూళ్ళు నియంత్రించాలని, కోచింగ్ సెంటర్లకు ప్రతీ యేటా జిల్లా కలెక్టర్ స్థాయిలో నిర్ణీత ఫీజు నిర్ణయించాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.




ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ సిహెచ్ రామ్ చరణ్, ఎర్ర దిలీప్, ఖమ్మం పట్టణ ఇన్ చార్జి హరిచందర్, పెరుమండ్లపల్లి సిద్ధార్థ, మన్నె రాజేష్, గోపి, రాము , వెంకీ, సాయి, కౌశిక్, సుజల్ తదితరులు పాల్గొన్నారు.



## 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి..

### అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు)**

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ..22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు..



## వినాయక మండపాలలో భద్రతా చర్యలు తప్పనిసరి

**కాప్రా, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

వినాయక చవితి పండుగ సందర్భంగా మండప నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ మరియు భద్రతా అంశాల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

మండపాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఎలక్ట్రీషియన్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

ఎలక్ట్రీషియన్లకు ఇచ్చిన సూచనలు:

ఎలక్ట్రికల్ లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మండపాలు ఏర్పాటు చేయరాదు. సర్వీస్ వైర్లలో జాయింట్లు లేకుండా జాగ్రత్త వహించాలి.విద్యుత్ తీగలు ఇనుప పైపులు లేదా టెంట్లకు తగలకుండా చూడాలి.లోడ్‌కి సరిపడే రేటెడ్ కేబుల్స్ మాత్రమే వాడాలి. కేబుల్స్‌ను నేలపై ఉంచరాదు. ఎర్తింగ్‌తో కూడిన 3పిన్ సాకెట్లు తప్పనిసరిగా ఉపయోగించాలి. స్విచ్ బోర్డులు పిల్లలకు అందని ఎత్తులో ఏర్పాటు చేయాలి. లైసెన్స్ ఉన్న ఎలక్ట్రీషియన్ చేతనే వైరింగ్ చేయించాలి. ఇ.ఎల్.సి.బి, ఎం.సి.బిలు తప్పనిసరిగా అమర్చాలి. ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్‌పై జాగ్రత్తలు తీసుకోవాలి.తడి చేతులతో విద్యుత్ పరికరాలు తాకరాదు.

**పోలీసుల సూచనలు:**

కుషాయిగూడ సీఐ భాస్కరరెడ్డి మండప నిర్వాహకులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వినాయక చవితి పండుగ శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు మండపాల వద్ద కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పాల్గొన్న అధికారులు:

కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్. బాస్కర్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ రాజు, ఎస్ఐలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, సతీష్, విజయ్ సమావేశంలో పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# నేడు విద్యుత్ నిలిపివేత ప్రాంతాలు

**కీసర, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

ఫీడర్ నిర్వహణ పీఎంఐ పనులు మరియు చెట్ల కొమ్మలు తెగిపోవడం కారణంగా ఈ రోజు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడనున్నట్లు కీసర ఏఈ ఎస్. మురళీ కృష్ణ తెలిపారు.ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, రాంపల్లి ఎస్ఎస్ - 11కెవి శ్రీనగర్ ఫీడర్ పరిధి ప్రాంతాలు:రాంపల్లి ఇండస్ట్రియల్ ఏరియా,చెర్లపల్లి నుండి రాంపల్లి రోడ్,సాయి నగర్ కాలనీ,జ్యోతి కాలనీ, డిఎస్ఆర్ కాలనీ,మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు చెర్లపల్లి ఎస్ఎస్ - 11కెవి



రాంపల్లి ఫీడర్ పరిధి ప్రాంతాలు:రాంపల్లి ఇండస్ట్రియల్ ఏరియా,హాట్ సర్వీసెస్ పై సమయాల్లో విద్యుత్ నిలిపివేయ బడుతుందని అధికారులు ప్రజలకు సూచించారు.

# గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

## వెల్టూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

**పెద్దమందడి, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో నేడు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకుంటున్నారు. ఈ శుభ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రామ పూర్వికుల ఆనవాయితీ ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో భక్తిపూర్వకంగా బోనం సమర్పణ జరుగుతుంది. ప్రతి ఇంట్లో ముందుగానే అమ్మవారి బోనం సిద్ధం చేసి, కోరికలు తీర్చుకోవడానికి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

ఈ ఏడాది చెరువులు నిండి, రైతులు పంటలు పండించి సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా, ఐశ్వర్యంగా జీవించాలని అమ్మవారిని



ప్రార్థిస్తున్నాను, అని అన్నారు.

అలాగే గ్రామానికి విచ్చేసే ఆడపడుచులు, అతిథులందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతూ, "అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ మీకు లభించాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, శ్రేయస్సు, శాంతిని తీసుకురావాలి" అని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

# పెద్దమందడి మండలంలో
# బోధన అభ్యసన ఉపకరణాల మేళా



**పెద్దమందడి,ఆగస్టు25(తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండల కేంద్రంలో బోధన అభ్యసన ఉపకరణాల మేళా ఘనంగా నిర్వహించారు. ఈ మేళా మండల విద్యాధికారి శ్రీమతి మంజులత అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట స్వామి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రవి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శాంతన్న, ఎస్. వరప్రసాదరావు, బాణం విష్ణు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు 80 బోధన అభ్యసన ఉపకరణాలను ప్రదర్శించారు. మన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ కార్యక్రమానికి సహకారం అందించారు. విభాగాల వారీగా బహుమతులు.



**తెలుగు విభాగం:**
ప్రథమ బహుమతి – మాధవి (బలిజపల్లి),
ద్వితీయ బహుమతి – భారతి (చిలకటోని పల్లి),
తృతీయ బహుమతి – శివరాజ్ (మద్దిగట్ల).

**ఆంగ్లం విభాగం:**
ప్రథమ బహుమతి – గోవర్ధన్ (పెద్దమందడి హరిజనవాడ),
ద్వితీయ బహుమతి – నాగలక్ష్మి (వీరాయపల్లి),
తృతీయ బహుమతి – లావణ్య (మనిగిల్ల).

**గణిత విభాగం:**
ప్రథమ బహుమతి – కవిత (పామిరెడ్డిపల్లి),
ద్వితీయ బహుమతి – అనిత (చీకురి చెట్టు తండా),
తృతీయ బహుమతి – అనురాధ (దొడగుంటపల్లి).

**పరిసరాల విజ్ఞానం విభాగం:**
ప్రథమ బహుమతి – రవి (జంగమయ్యపల్లి తాండ),
ద్వితీయ బహుమతి – ప్రియ వర్ధన్ రెడ్డి (చిన్న మందడి),
తృతీయ బహుమతి – అనిల్ కుమార్ (జగత్ పల్లి).రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ మేళా విజయవంతంగా నిర్వహించబడిందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్‌బీ కాలనీలో
# బాలాజీ రామ్ గోపాల్ స్వీట్స్‌పై ఆకస్మిక తనిఖీ

**కాప్రా, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న ప్రముఖ బాలాజీ రామ్ గోపాల్ స్వీట్స్ దుకాణంలో పరిశుభ్రత లోపాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, మరియు కట్టెలతో వంట చేసే కారణంగా అధిక స్థాయిలో పొగ వ్యాప్తి జరుగుతోందన్న స్థానికుల ఫిర్యాదులపై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు. స్వీట్స్ తయారీ విభాగంలో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించడం లేదని గమనించిన అధికారులు, శ్వాస సంబంధిత సమస్యలు నివారించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని దుకాణ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ






దుకాణం వద్ద కట్టెలతో వంట చేయడం వల్ల పొగ పెద్దఎత్తున వ్యాప్తి చెందుతుందని, రోడ్డుపై వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫుట్‌పాత్ మరియు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని కూడా ఫిర్యాదు చేశారు.తనిఖీ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు కూడా హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల ఆరోగ్య భద్రత కోసం భవిష్యత్తులో ఈ తరహా వాణిజ్య సంస్థలపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.





# కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో
# భారీ అగ్నిప్రమాదం

## సుమారు రూ.20–30 లక్షల ఆస్తి నష్టం, ప్రాణనష్టం లేదు

**కాప్రా, ఆగస్టు 25 (తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయి కృష్ణ నగర్‌లో ఆగస్టు 24వ తేదీ రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సుమారు 7.40 గంటల సమయంలో డయల్ 100కు కాల్ రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. వెంటనే కుషాయిగూడ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

పోలీసుల చర్యలు:

సమాచారం అందుకున్న వెంటనే కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజిన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని స్థానికుల సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు విస్తృతంగా ప్రయత్నించారు. సుమారు ఆరు గంటల పాటు కృషి చేసి మంటలను పూర్తిగా ఆర్పగలిగారు.

నష్టం వివరాలు:

ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ అగ్నిప్రమాదంలో రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

గోడౌన్ వివరాలు:

మంటలు అంటుకున్న గోడౌన్ కీ.శే. కొంతం అంజయ్య (తండ్రి రామయ్య, జమ్మిగడ్డ వాసి)కు చెందినది. ఈ గోడౌన్‌లో స్క్రాప్ సామగ్రి నిల్వ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అంజయ్య కుమారుడు కె. ప్రవీణ్ ఇచ్చిన పిర్యాదు ఆధారంగా కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పరిశీలనలో ఉన్న అంశాలు:

మంటల కారణం స్పష్టంగా తెలియాల్సి ఉంది.

షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి సాక్ష్యాలు సేకరిస్తున్నారు.

అగ్నిమాపక శాఖ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

స్థానికులు సమయానికి స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సహకరించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు.





# కళ్లుండి చూడని ప్రతిపక్షాలు

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఆరు హామీల అమలుతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**దొంగ ప్రచారంతో బిఆర్ఎస్ –బీజేపీలు**

**కార్యకర్తలే బలం,కాంగ్రెస్ దృఢసంకల్పం**

**వర్ధన్నపేట,ఆగస్టు25(తెలంగాణ ముచ్చట్లు):**

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల మెప్పు పొందుతున్న ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన *"తెలంగాణ కాంగ్రెస్ జనహిత పాదయాత్ర"*లో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

నాయిని మాట్లాడుతూ, రాజకీయ చరిత్రలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జవాబుదారీగా పాదయాత్ర చేపట్టింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్, ఉచిత విద్యుత్, రైతులకు పెట్టుబడి సహాయం, రూ.2 లక్షల రుణమాఫీ వంటి పథకాలు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ సంక్షేమం ప్రతిపక్షాలకు కనిపించడం లేదని, అందుకే పాదయాత్రే వారికి చెంప పెట్టినట్లైందని విమర్శించారు.

బీఆర్ఎస్, బీజేపీలు రెండు దొంగల ముఠాల్లా ప్రవర్తిస్తున్నాయని నాయిని మండిపడ్డారు. ఒకటి ప్రాంతీయ తత్వంతో, మరొకటి మతతత్వంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గత పదేళ్లలో దోచుకున్న అక్రమ సంపాదనతో యూట్యూబ్ ఛానళ్లలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన మద్దతు ఇస్తారన్న నమ్మకం వ్యక్తం చేసిన నాయిని, ఈ స్థాయికి చేర్చింది కార్యకర్తలే అని గుర్తు చేశారు. వారి సహకారాన్ని గుర్తిస్తూ భవిష్యత్తులో మరింత బాధ్యతగా పని చేస్తామని తెలిపారు.ఈ పాదయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికా ప్రణాళికలను తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాడాలన్న అయతొల్లా ఖమేనీ



ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరోసారి అమెరికా, ఇజ్రాయెల్‌లపై తీవ్రంగా మండిపడ్డారు. తమను లొంగదీసుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిరచిన అయతొల్లా, దీనికి వ్యతిరేకంగా భాగస్వామ్య దేశాలన్నీ కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.''ఏ పరిస్థితిలోనూ అమెరికాకు తలొగ్గేది లేదు'' అని ఖమేనీ స్పష్టం చేశారు. తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా చేసిన ప్రకటనలో, జూన్‌లో తమ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికాలు దాడి చేయడం తమను ప్రతీకార చర్యల వైపు నెట్టిందని పేర్కొన్నారు. తెహ్రాన్‌ను అస్థిరపరచాలనే లక్ష్యంతోనే అమెరికా ప్రణాళిక రూపొందించిందని ఆరోపించిన ఆయన, ఇజ్రాయెల్ దాడి చేసిన మరుసటి రోజే అమెరికా ఏజెంట్లు యూరప్‌లో సమావేశమయ్యారని, ఇరాన్ పాలనపై చర్చించినట్టు తెలిపారు. అంతిమంగా అమెరికా ఆశయం ఇరాన్‌ను విధేయ దేశంగా మార్చడమేనని విమర్శించారు.అంతర్గతంగా దేశం ఐక్యంగా నిలబడిరదని, సైన్యం, ప్రభుత్వం, ప్రజలు అందరూ కలిసి శత్రువులకు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. ఇరాన్ చూపిన ధైర్యాన్ని ప్రపంచం మొత్తం చూసిందని, అనేక దేశాలకు ఇరాన్ పట్ల గౌరవం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతర్గత విభేదాలను విదేశీ శక్తులు ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.కాగా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలతో ఇరాన్ మంగళవారం అణు చర్చల కోసం సమావేశం కానుంది. ఈ నేపథ్యంలో ఖమేనీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## మళ్లీ రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడి

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మళ్లీ ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. శనివారం అర్ధరాత్రి జరిగిన ఒక షాకింగ్ దాడి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఉక్రెయిన్ దళాలు రష్యాకు చెందిన కుర్క్స్ అణు విద్యుత్ కేంద్రంపై డ్రోన్ దాడికి తెగబడ్డాయి.ఈ దాడిలో డ్రోన్లు న్యూక్లియర్ టెర్మినల్స్‌ను నేరుగా టార్గెట్ చేశాయి. దీంతో కర్మాగారంలో విద్యుత్ ఉత్పత్తి తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ పరిణామం రష్యాలో తీవ్ర స్థాయిలో ఆందోళన కలిగించింది.కుర్క్స్ అణు విద్యుత్ కేంద్రం ఉక్రెయిన్ సరిహద్దుకు కేవలం 60 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ఇది ఉక్రెయిన్ దాదాపు సులభంగా లక్ష్యంగా చేసుకుంది.అమెరికా ఇప్పటికే యుద్ధం ముగియాలనే దృష్టితో రష్యా-ఉక్రెయిన్ మధ్య మధ్యవర్తిగా వ్యవహరిస్తోంది. ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అలస్కాలో భేటీ అయ్యారు. అంతేకాకుండా, ట్రంప్ అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో కూడా చర్చలు జరిపారు. అయినప్పటికీ, యుద్ధ ముగింపుపై స్పష్టత లేదు. ఇరుదేశాలు తమ దారిలోనే కొనసాగుతున్నాయి. దాడుల సంఖ్య పెరుగుతున్న వేళ ఉక్రెయిన్ తన ఎయిర్‌ఫోర్స్ శక్తిని పెంచే దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, 3,350కి పైగా ఎక్స్‌టెండెడ్ రేంజ్ మిసైల్స్ (%జుఞ్వఅసవస Raఅస్త్రవ Aషస వీఅంంఅశ్రీవం%) ఉక్రెయిన్‌కు అందించేందుకు ట్రంప్ ఆమోదం తెలిపినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.ఈ మిసైల్స్ ద్వారా ఉక్రెయిన్ శత్రుదేశం లోతుల్లోని లక్ష్యాలను కూడా సులభంగా ధ్వంసం చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇదే రష్యాకు మరింత మిగిలిన ఒత్తిడిగా మారనుంది.అణు కేంద్రం లక్ష్యంగా మారడమే ఒక భారీ హెచ్చరికగా పరిగణించబడుతోంది. డ్రోన్లతో నేరుగా న్యూక్లియర్ కేంద్రాలపై దాడి చేయడం వల్ల పరిస్థితి మరింత సంక్లిష్టం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ దాడి పట్ల రష్యా ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికర అంశం. గగనతల దాడులు మరింత పెరిగే అవకాశముంది.

## యుద్ధవిరమణపై పుతిన్‌తో మాట్లాడుతా



ఏండ్ల తరబడి కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పాడాలని పలు దేశాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అందుకు ఆ రెండు దేశాల అధినేతలతో పలు దఫాలుగా ఆయా దేశాల నేతలు చర్చలు కొనసాగించారు. జెలెన్స్కీతో ఈయూ నాయకులు భేటీ పలు విధాలుగా శాంతిచర్చలపై చర్చించారు. అదే విధంగా అలాస్కా వేదికగా అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్..రష్యా అధినేత పుతిన్‌తో ప్రత్యక్షంగా భేటీ అయ్యారు. గంటల తరబడి చర్చలు కొనసాగినప్పటికి ఎలాంటి పరిష్కారం చూపలేకపోయింది. ఈక్రమంలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాఫోసాతో మాట్లాడారు. ఆయనతో జరిగిన చర్చల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశానికి తాను సిద్ధంగా ఉన్నట్టు స్పష్టం చేశారు. అలాగే జెలెన్స్కీ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌లో.. దక్షిణాఫ్రికా అధ్యక్షుడి అభ్యర్థన మేరకు మాట్లాడాను. వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశాల వివరాలు పంచుకున్నాను. రష్యా అధ్యక్షుడితో సమావేశానికి సిద్ధమని మరోసారి తెలియజేశానని పేర్కొన్నారు.

## ఉత్తరప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం..

**లక్నో: ఉత్తరప్రదేశ్‌లో సోమవారం తెల్లవారుజామున భయంకరమైన రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీని వెనుక నుండి వేగంగా వచ్చిన కంటైనర్ ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక చిన్నారి, ఇద్దరు మహిళలతో సహా 8 మంది ప్రాణాలు కోల్పోయారు, ఇంకా 43 మంది గాయపడ్డారు. ప్రమాదంలో ఉన్న ట్రాక్టర్ ట్రాలీ కాస్‌గంజ్ జిల్లా రాఫత్‌పూర్ గ్రామానికి చెందిన సుమారు 61 మంది యాత్రికులతో వెళ్తుంది. వీరు రాజస్థాన్ లోని జహార్‌పీర్ (గోగాజీ) పుణ్యక్షేత్రానికి బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున రాత్రి 2:15 గంటల సమయంలో, బులంద్‌శహర్-అలీగఢ్ సరిహద్దులోని జాతీయ రహదారి-34పై ప్రయాణిస్తున్నప్పుడు ఈ ప్రమాదం సంభవించింది. వెనుక నుంచి అత్యంత వేగంగా వచ్చిన కంటైనర్ ట్రక్కు ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టడంతో, ట్రాలీ అదుపు తప్పి బోల్తా పడిరది. ప్రమాదం స్థలానికి జిల్లా కలెక్టర్, ఎస్‌ఎస్పీ మరియు స్థానిక పోలీసులు వెంటనే చేరుకున్నారు. గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రులకు తరలించి, అత్యంత తీవ్రంగా గాయపడిన ముగ్గురికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వారిని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సహాయంతో ట్రాక్టర్ ట్రాలీని రహదారిపై నుంచి తొలగించగా, కాంటైనర్ ట్రక్కును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులవారే కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.**

### ట్రంప్ దెబ్బకు భారీగా తగ్గిన అమెరికా వలసలు..

# 65 ఏళ్ల తర్వాత తొలిసారిగా



అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ .. సంచలన నిర్ణయాలతో ప్రపంచ దేశాలపైనా ప్రభావం చూపిస్తున్నారు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) నినాదంతో.. నిర్ణయాలు, విధానాలు, ఉత్తర్వులు వెలువరిస్తున్న ట్రంప్.. అమెరికన్లకే పెద్దపీట వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికాలో ఉన్న కంపెనీలు అమెరికన్లకే ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు. అదే సమయంలో విదేశాల నుంచి అమెరికాలోకి వచ్చే వలసదారుల విషయంలో కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. ఇక వీసా గడువు ముగిసిన వారు, అక్రమ మార్గాల్లో అమెరికాలోకి చొరబడినవారు, ఇతర అక్రమ వలసదారులను గుర్తించి.. వారి స్వదేశాలకు పంపించే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలాగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఒకప్పుడు అమెరికా అంటేనే ఎగిరి గంతేసి వెళ్లే ప్రపంచ దేశాల ప్రజలు.. ఇప్పుడు అమెరికా పేరు చెబితే జంకుతున్నారు. ఈ క్రమంలోనే అమెరికాలోని వలసదారులపై ట్రంప్ తీసుకున్న కఠిన చర్యల కారణంగా.. తాజాగా ఆ దేశంలోకి వలసలు గణనీయంగా తగ్గాయని ప్యూ రీసెర్చ్ సెంటర్ విడుదల చేసిన ఒక రిపోర్ట్ స్పష్టం చేస్తోంది. ఈ ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. సంచలన నిర్ణయాలు వెలువరించారు. ఈ కారణంగానే జనవరి నుంచి జూన్ మధ్య గత 6 నెలల్లో ఏకంగా 15 లక్షల మంది వలసదారులు తగ్గినట్లు ఆ నివేదిక వెల్లడిరచింది. ఈ క్రమంలోనే మొత్తం వలసదారుల సంఖ్య 53.3 మిలియన్ల నుంచి 51.9 మిలియన్లకు పడిపోయినట్లు తెలిపింది. 1960ల తర్వాత అమెరికాలో ఇది తొలిసారి సంభవించిన పరిణామమని ప్యూ రీసెర్చ్ నివేదిక తేల్చి చెప్పింది. అయితే ఇలా జరగడం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన శ్రామికశక్తి తగ్గిపోతోందని నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో అమల్లోకి వచ్చిన కఠిన వలస విధానాలు ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆ నివేదిక వెల్లడిరచింది. అమెరికా నుంచి భారీగా బహిష్కరణలు, అరెస్ట్‌లు, చట్టపరమైన ప్రవేశాలపై ఆంక్షల కారణంగా వలసదారుల సంఖ్య గణనీయంగా క్షీణించిందని స్పష్టం చేసింది.

## రష్యా చమురు కొనుగోలుపై.. ట్రంప్ అభ్యంతరాన్ని తీవ్రంగా పరిగణించాలి




రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ తీవ్రంగా పరిగణించాలని, పరిష్కారం కోసం వీలైనంత త్వరగా శ్వేతసౌధంతో కలిసి పనిచేయాలని అమెరికా రిపబ్లికన్ నేత నిక్కీ హెలీ సూచించారు. రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న స్నేహం, విశ్వాసమే.. ప్రస్తుత ఒడుదొడుకులను దాటేందుకు బలమైన పునాదిగా ఉపయోగపడుతుందన్నారు. ''వాణిజ్యానికి సంబంధించి.. రష్యా చమురుపై అభిప్రాయభేదాలు పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్‌లో మిత్రులు ఉండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దీనిని ఏమాత్రం విస్మరించడకూడదు'' అని నిక్కీహెలీ శనివారం పోస్టుచేశారు. ఇటీవల ఓ పత్రికకు రాసిన వ్యాసంలో.. ''ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. యువ జనాభాలో చైనాను దాటేసింది. మరోవైపు డ్రాగన్ జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్'' అని నిక్కీహెలీ పేర్కొన్నారు. ట్రంప్ హయాంలో క్యాబినెట్ స్థాయిలో పనిచేసిన తొలి భారతీయ అమెరికన్ ఆమె. భారత్‌కు మద్దతు తెలిపినందుకు నిక్కీహెలీ సొంత పార్టీ నుంచే విమర్శలెదుర్కొన్నారు.

## దేశ స్వావలంబన కోసం స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ స్వావలంబన కోసం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం కీలకమని అన్నారు. ఈ స్వదేశీ ఉద్యమం వందేళ్ల నాటి నినాదం కాదని, దేశ భవిష్యత్తును బలోపేతం చేసే ఆధునిక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ ఉద్యమానికి యువత నాయకత్వం వహించాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సర్దార్‌ధామ్ ఫేజ్ 2 కన్యా ఛాత్రాలయ (బాలికల వసతి గృహం) శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం వీడియో సందేశం ద్వారా ఆయన ఈ విషయాలను వెల్లడిరచారు. ప్రధాని మోదీ తన ప్రసంగంలో, ప్రతి దుకాణదారుడు తమ దుకాణం వద్ద 'మేము స్వదేశీ ఉత్పత్తులు మాత్రమే అమ్ముతాం' అనే బోర్డును ప్రదర్శించాలని సూచించారు. కుటుంబాలు కూడా భారతీయంగా తయారైన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం, మంచి ఉద్దేశంతో చేసే కృషి దైవబలంతో విజయవంతమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, స్థానిక ఉత్పత్తిదారులు, కళాకారులు ప్రోత్సహించబడతారని ఆయన అన్నారు. మహిళా సాధికారత దేశ అభివృద్ధిలో కీలకమైన అంశమని ప్రధాని నొక్కిచెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న సర్దార్‌ధామ్ కన్యా ఛాత్రాలయం 3,000 మంది బాలికలకు వసతి కల్పిస్తుందని, ఇది వారికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే అవకాశం ఇస్తుందని తెలిపారు. వడోదర, సూరత్, రాజ్‌కోట్, మెహసానా వంటి గుజరాత్ నగరాల్లో ఇలాంటి వసతి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడిరచారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన 'కన్యా శిక్షా రథ యాత్ర' వంటి కార్యక్రమాలు ఇప్పుడు 'బేటీ బచావో, బేటీ పఢావో' రూపంలో దేశవ్యాప్త ఉద్యమంగా విస్తరించాయని ఆయన గుర్తుచేశారు.

## పెళ్లిపై లాలూ ప్రసాద్ యాదవ్‌తో మాటమంతీ కొనసాగుతోందన్న రాహుల్ గాంధీ



**పాట్నా:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన పెళ్లి గురించి సరదా వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరిగిన ఓ మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, రాహుల్ గాంధీ మధ్య చోటుచేసుకున్న సరదా సంభాషణ నవ్వులు విరజిమ్మింది.'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా అరారియాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్‌కు ఇక పెళ్లి చేసుకోవాలని సూచించారు. దీనిపై పక్కనే కూర్చున్న రాహుల్ గాంధీ స్పందించారు. వెంటనే రాహుల్ మైక్ అందుకుని ''ఆ సూచన నాకూ వర్తిస్తుంది'' అంటూ నవ్వులు పూయించారు.తదుపరి తేజస్వీ స్పందిస్తూ, ''ఇదే విషయాన్ని మా నాన్న లాలూ ప్రసాద్ యాదవ్ఎ ప్పటి నుంచో చెబుతున్నారు కదా'' అని వ్యాఖ్యానించగా, రాహుల్ గాంధీ వెంటనే స్పందిస్తూ, 'అవును, దీనిపై ఆయన లాలూ ప్రసాద్ యాదవ్తో సంభాషణ కొనసాగుతోంది' అంటూ రాహుల్ చమత్కరించారు. రెండేళ్ల క్రితం పట్నాలో రాహుల్ గాంధీ పెళ్లిపై లాలూ ప్రసాద్ యాదవ్ తనదైన శైలిలో మాట్లాడి నవ్వులు పూయించిన విషయం తెలిసిందే. 'మా మాట విని పెళ్లి చేసుకో మేమంతా నీ బరాత్ వివాహంకు రావాలనుకుంటున్నాం. వివాహానికి విముఖత చూపుతుండటంతో మీ అమ్మ సోనియా గాంధీ ఆందోళన చెందుతోంది' అని లాలూ నాడు వ్యాఖ్యానించారు. తాజా సమావేశంలో ఇదే విషయాన్ని రాహుల్ ప్రస్తావనకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. గంభీరమైన రాజకీయ చర్చల మధ్య నేతలు ఇద్దరు చేసిన ఈ హాస్యాస్పద వ్యాఖ్యలు అక్కడి ప్రజలను, మీడియా ప్రతినిధులను నవ్వించాయి.

## ఆత్మనిర్భర ప్రస్థానంలో గగన్‌యాన్ ఓ అధ్యాయం



**న్యూఢిల్లీ:** భారత్ చేపట్టబోయే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్.. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా చేపడుతున్న ప్రయాణంలో కొత్త అధ్యాయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆ యాత్ర కోసం ఎంపికైన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములను దేశ ఆణిముత్యాలుగా, మార్గదర్శకులుగా అభివర్ణించారు. ఆదివారం ఇక్కడ వైమానిక దళం ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన నలుగురు వ్యోమగాములను సత్కరించారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా శుక్లా.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌ఎస్) విజయవంతంగా వెళ్లి వచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ''అంతరిక్షాన్ని పరిశోధన రంగంగానే కాకుండా ఆర్థిక వ్యవస్థ, భద్రత, ఇంధనం, మానవాళి భవితగా కూడా చూస్తున్నాం'' అని పేర్కొన్నారు. చంద్రుడి నుంచి అంగారకుడి వరకూ భారత ఉనికిని చాటామన్నారు. గగన్‌యాన్ వంటి మిషన్లకు దేశం పూర్తి సన్నద్ధతతో ఉందని చెప్పారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి రోదసి శక్తుల సరసన మన దేశం నిలుస్తుందన్నారు. వ్యోమగాముల శిక్షణలో బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ సంస్థ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. రెండున్నరేళ్ల శిక్షణను రెండున్నర నెలల్లోనే శుక్లా పూర్తి చేసుకున్నారని, ఇది భారతీయుల అంకిత భావం, పట్టుదలకు నిదర్శనమన్నారు. మన దేశం నుంచి అంతరిక్షంలోకి వెళ్లి.. పెసలు, మెంతులు వంటి వాటిని పండిస్తారని తానెప్పుడూ ఊహించలేదని చెప్పారు. వ్యవసాయ ఆధారిత దేశమైన భారత్‌కు చెందిన శుభాంశు అంతరిక్షంలో రైతుగా మారారని అన్నారు. 2027లో చేపట్టబోయే గగన్‌యాన్ కింద ముగ్గురు వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి భారత్ పంపబోతోంది. దీనికోసం శుక్లా, ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజీత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్‌లు ఎంపికైన సంగతి తెలిసిందే.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పాత సినిమాలు చూడడం మానేశాను!



ఏ నటుడైనా తాను నటించిన పాత సినిమాలు చూస్తే మంచి అనుభూతికి లోనవడం సహజం. అందులోనూ తన హిట్ సినిమాలను చూస్తే మరింత ఆనందం కలుగుతుంది. కానీ తనకు మాత్రం తన పాత చిత్రాలను చూస్తుంటే చాలా బాధ కలుగుతోందని అంటున్నాడు మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్. ఈ మధ్య ఆ సినిమాలను చూడడమే మానేసినట్లు ఒక ఇంటర్వ్యూలో వెల్లడిరచి ఆశ్చర్యపరిచాడు లాలెట్టన్. ఇందుకు ఆయన చెప్పిన కారణం.. అభిమానులను ఉద్వేగానికి గురి చేసింది.కొంత కాలం కిందట మోహన్ లాల్ తన బ్లాక్ బస్టర్ మూవీ చంద్రలేఖ సినిమా చూశాడట. తెలుగులో నాగార్జున హీరోగా అదే పేరుతో వచ్చిన సినిమాకు మాతృకనే ఈ చిత్రం. మోహన్ లాల్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రియదర్శన్ ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఐతే ఈ చిత్రంలో హాస్పిటల్ నేపథ్యంలో వచ్చే ఒక కీలకమైన సన్నివేశం చూసి మోహన్ లాల్ చాలా బాధ పడ్డాడట. ఆ సన్నివేశంలో తనతో పాటు నటించిన ఆర్టిస్టుల్లో ఎవ్వరూ ఇప్పుడు జీవించి లేరని.. అందరూ చనిపోయారని.. ఈ విషయం తెలిసి తనకు చాలా బాధేసిందని మోహన్ లాల్ చెప్పాడు.ఆయా నటులతో తనకు ఎన్నో మంచి జ్ఞాపకాలు ఉన్నాయని.. అలాంటి నటులు ఇప్పుడు లేరు అని తలుచుకుంటే బాధేస్తుందని.. అందుకే అప్పట్నుంచి తాను తన పాత చిత్రాలను చూడడం మానేసినట్లు మోహన్ లాల్ తెలిపాడు. ఈ కామెంట్స్ మోహన్ లాల్ అభిమానులను కూడా ఉద్వేగానికి గురి చేస్తున్నాయి. ఈ ఏడాది ఎంపురాన్, తుడరుమ్ చిత్రాలతో రికార్డ్ బ్రేకింగ్ హిట్లు కొట్టాడు మోహన్ లాల్. ఇంతలోనే ఆయన్నుంచి మరో కొత్త సినిమా రాబోతోంది. అదే.. హృదయపూర్వం. మాళవిక మోహనన్ ఇందులో కీలక పాత్ర పోషించింది. సత్యం అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఓనమ్ కానుకగా ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రం మీద మంచి అంచనాలే ఉన్నాయి.


# హక్కుల కోసం ఓటీటీల పోటీ



కొవిడ్ టైంలో థియేటర్లు మూతపడి ప్రేక్షకులు ఇళ్లకు పరిమితమైన సమయంలో ఓటీటీ సంస్థలు విజృంభించాయి. ఫ్యాన్సీ రేట్లు ఇచ్చి సినిమాలను కొని నేరుగా రిలీజ్ చేశాయి. అంతే కాక థియేటర్లలో వచ్చిన సినిమాలను కూడా త్వరగా డిజిటల్ రిలీజ్ చేయడం ద్వారా ఆదరణ పెంచుకున్నాయి. రెండు మూడేళ్ల పాటు ఓటీటీలన్నీ సినిమాలకు మంచి మంచి రేట్లు ఇచ్చేవి. క్రేజున్న సినిమాల డిజిటల్ హక్కుల కోసం వాటి మధ్య పోటీ ఉండేది. ఓ మోస్తరు సినిమాలన్నింటికీ ఈజీగా డిజిటల్ హక్కులు అమ్ముడయ్యేవి. కానీ గత రెండేళ్లలో కథ మారిపోయింది. ఓటీటీలు రేట్లు తగ్గించేశాయి. కొనే సినిమాల సంఖ్యనూ తగ్గించుకున్నాయి. ఇప్పుడు నిర్మాతలు డిమాండ్ చేసే స్థితిలో లేరు. డిజిటల్ హక్కుల అమ్మకం కోసం వాళ్లే వెంటపడే పరిస్థితి ఉంది. కోరుకున్న రేట్లూ దక్కడం లేదు. ఇలాంటి టైంలో ఓ సినిమా మాత్రం ఓటీటీ సంస్థలే తమ వెంట పడేలా, ఫ్యాన్సీ రేట్లు ఆఫర్ చేసేలా చేస్తోంది. ఆ చిత్రమే.. మహావతార నరసింహ. కన్నడలో తెరకెక్కిన ఈ యానిమేటెడ్ మూవీ గత నెల రోజులుగా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ప్రభంజనం సాగిస్తోందో తెలిసిందే. పెద్దగా అంచనాల్లేకుండా విడుదలై కన్నడతో పాటు తెలుగు, హిందీలో సంచలన వసూళ్లతో దూసుకెళ్తోంది. ఆ సినిమా కలెక్షన్లు రూ.300 కోట్లకు చేరువగా ఉన్నాయి.విడుదలై నాలుగు వారాలు దాటినా ఆ సినిమా జోరు తగ్గడం లేదు. ఈ వీకెండ్లో కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ఐతే ఈ చిత్రానికి విడుదలకు ముందు డిజిటల్ హక్కుల అమ్మకం జరగలేదు. నిర్మాతలే అమ్మలేదా.. ఓటీటీల నుంచి ఆఫర్లు లేవా అన్నది తెలియదు. డిజిటల్ హక్కులు అమ్మకుండానే సినిమాను థియేటర్లలోకి తీసుకొచ్చారు. ఇప్పుడేమో సినిమా ఇరగాడేసింది. థియేటర్లలో ఈ సినిమాను చూసేవాళ్లు బాగానే చూస్తున్నారు. ఓటీటీలోకి వస్తే చూద్దామని ఎదురు చూస్తున్న వాళ్లూ పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఫ్యామిలీస్, పిల్లలకు నచ్చే సినిమా కావడంతో ఓటీటీలోకి వచ్చాక మంచి డిమాండ్ ఉంటుందనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో ఈ సినిమా హక్కుల కోసం భారీ డిమాండ్ నెలకొంది. ఓటీటీలు ఫ్యాన్సీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం. భారీ చిత్రాలతో సమానంగా మహావతార నరసింహ డిజిటల్ రైట్స్ అమ్ముడయ్యే అవకాశముంది.

# మిల్కీ బ్యూటీ తమన్నా లేటేస్ట్ వెబ్ సిరీస్..

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయట్లేదు. ఈ ఏడాది ఓదెల-2 మూవీతో అలరించిన ముద్దుగుమ్మ.. అంతకుముందు ఒకట్రెండు స్పెషల్ సాంగ్స్‌లో మెరిసింది. ప్రస్తుతం బాలీవుడ్‌కే పరిమితమైన తమన్నా ఆసక్తికర వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది తమన్నా భాటియా, డయానా పెంటీ నటించిన కామెడీ-డ్రామా వెబ్ సిరీస్ 'డూ యు వన్నా పార్టనర్'. ఈ సిరీస్‌కు అర్చిత్ కుమార్, కాలిన్ డికున్హా దర్శకత్వం వహించారు. కరణ్ జోహార్, అదార్ పూనవల్లా, అపూర్వ మెహతా సంయుక్తంగా నిర్మించారు.
తాజాగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ ఫిక్స్ చేశారు. సెప్టెంబర్ 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగా కానుందని వెల్లడించారు. ఇద్దరు ప్రాణ స్నేహితుల కథ ఆధారంగా ఈ సిరీస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇద్దరు ఫ్రెండ్స్ సొంత ఆల్కహాల్ వెంచర్‌ను స్థాపించాలనే సాహసోపేతమైన నిర్ణయం ఎలాంటి మలుపులు తిరిగిందనేది ఈ సిరీస్‌లో చూపించనున్నారు. ఈ వెబ్ సిరీస్‌లో జావేద్ జాఫ్రే, నకుల్ మెహతా, సూఫీ మోతీవాలా, నీరజ్ కబీ, శ్వేతా తివారీ, రణ్విజయ్ సింఘా కీలక పాత్రల్లో నటించారు.



# ప్రభాస్ నిర్మాతల పోటాపోటీ



ఇండియాలో బిగ్గెస్ట్ స్టార్‌గా అవతరించినప్పటికీ.. యువ కథానాయకులతో పోటాపోటీగా వేగంగా సినిమాలు చేస్తున్నాడు ప్రభాస్. బాహుబలి తర్వాత కొంచెం నెమ్మదిగా అడుగులు వేసినప్పటికీ.. గత కొన్నేళ్లలో బాగా వేగం పెంచాడు. 2023 చివర్లో సలార్ మూవీతో పలకరించిన ప్రభాస్..ఇంకో ఏడు నెలలకే కల్కి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొంచెం ప్లానింగ్ సరిగ్గా ఉంటే ఈపాటికి రాజాసాబ్ కూడా రిలీజైపోయేది. ఆ చిత్రం వచ్చే సంక్రాంతికి వచ్చేలా కనిపిస్తోంది. రాజాసాబ్‌కు సంబంధించి కొంత చిత్రీకరణ మిగిలి ఉంది. ఈ సినిమాలో నటిస్తూనే సమాంతరంగా హను రాఘవపూడి సినిమాలోనూ నటిస్తున్నాడు ప్రభాస్. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఆ సినిమా కూడా సగం దాకా చిత్రీకరణ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ కోసం ఇంకో మూడు సినిమాల మేకర్స్ ఎదురు చూస్తున్నారు. ఐతే వాటిలో సలార్-2 మొదలు కావడానికి టైం పట్టేలా ఉంది. ఈ చిత్రాన్ని రూపొందించాల్సిన ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో డ్రాగన్ తీస్తున్నాడు. కాబట్టి ఇంకో ఏడాది వరకు ఆ సినిమా ఊసేమీ ఉండదు. ఐతే ప్రభాస్ చేయాల్సిన మిగతా రెండు చిత్రాల మేకర్స్ తన కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు. సందీప్ రెడ్డి వంగ స్పిరిట్ మూవీని సెప్టెంబరు చివర్లో మొదలుపెడతానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రకటించాడు. ఐతే కల్కి-2 మేకర్స్ కూడా వీలైనంత త్వరగా సినిమాను మొదలుపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ సినిమాకు స్క్రిప్టు, ప్రి ప్రొడక్షన్ దాదాపుగా పూర్తయింది. ప్రభాస్ ఎప్పుడంటే అప్పుడు ఆ చిత్రాన్ని సెట్స్ మీదికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారు. ఇది భారీగా విజువల్ ఎఫెక్ట్స్‌తో ముడిపడ్డ సినిమా. ప్రభాస్ సహకరిస్తూ అప్పుడప్పుడు కొన్ని కాల్ షీట్స్ ఇస్తే వాటిని సరిగ్గా వాడుకుని సినిమాను వేగంగా పూర్తి చేయొచ్చని భావిస్తున్నారు. వేరే సినిమాలు పూర్తయ్యే వరకు ఎదురు చూడాలని అశ్వినీదత్, నాగ్ అశ్విన్ భావించట్లేదు. ఇక సందీప్ రెడ్డి మాత్రం బల్క్ డేట్స్ అడుగుతున్నాడు.

# ఒక్క రూపాయి కూడా తీసుకోని 'ఏజెంట్'



ఒకప్పుడు టాలీవుడ్లో బిజీ ప్రొడ్యూసర్లలో ఒకడిగా ఉండేవాడు అనిల్ సుంకర. రామ్ ఆచంట, గోపీనాథ్ ఆచంటలతో కలిసి '14 రీల్స్' బేనర్లో 'దూకుడు' సహా పలు భారీ చిత్రాలను నిర్మించిన ఆయన.. 'ఏకే ఎంటర్టైన్మెంట్స్' బేనర్లో విడిగా చిన్న, మిడ్ రేంజ్ సినిమాలనూ ప్రొడ్యూస్ చేశాడు. ఐతే కొన్నేళ్ల తర్వాత 14 రీల్స్ నుంచి బయటికి వచ్చి ఏకే బేనర్లోనే సినిమాలు తీస్తూ వచ్చాడు. ఆ సంస్థను పెద్ద స్థాయికి తీసుకెళ్లేలా కొన్ని క్రేజీ ప్రాజెక్టులను లైన్లో పెట్టాడు అనిల్. కానీ వాటిలో 'సరిలేరు నీకెవ్వరూ' చిత్రం బాగా ఆడినా.. ఆ తర్వాతి చిత్రాలు ఆయనకు చేదు అనుభవాన్నే మిగిల్చాయి. అఖిల్ అక్కినేని మీద భారీ బడ్జెట్ పెట్టి తీసిన 'ఏజెంట్'.. మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్' ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. దీంతో అనిల్ ప్రొడక్షన్ హౌస్ సంక్షోభంలో పడిరది. ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'భోళాశంకర్' తనను ఎంత పెద్ద దెబ్బ కొట్టిందో ఆయన పరోక్షంగా మాట్లాడాడు. దీంతో సోషల్ మీడియా జనాలు చిరంజీవి వైపు వేలెత్తి చూపించడం మొదలుపెట్టారు. చిరంజీవి వల్ల మంచి నిర్మాత దెబ్బ తిన్నాడంటూ కౌంటర్లు వేశారు. మరోవైపు చిరు అభిమానులు.. అనిల్ కామెంట్లకు హర్టయ్యారు. ఐతే ఒక ఇంటర్వ్యూలో అనిల్.. చిరు తనకు చేసిన సాయాన్ని గుర్తు చేసుకున్నారు. 'భోళా శంకర్' ఫెయిల్యూర్ తర్వాత చిరు తనకు ఎంతగానో అండగా నిలిచారని.. ఆ నష్టాల నుంచి బయటపడడానికి సాయం చేశారని అనిల్ తెలిపారు. ఇక 'ఏజెంట్' ఫలితం గురించి అనిల్ మాట్లాడారు. ఈ సినిమాకు అఖిల్ ఒక్క రూపాయి కూడా పారితోషకం తీసుకోలేదన్నాడు. సినిమా బాగా ఆడితే రెమ్యూనరేషన్ తీసుకునేవాడని.. అలా జరక్కపోవడంతో అతను ఒక్క రూపాయి కూడా పుచ్చుకోలేదని అనిల్ వెల్లడిరచాడు.



# హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్

'ఈటీవీ విన్'లో విడుదలైన 'కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా' చిత్రాలు అద్భుతమైన విజయంతో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్ అందుకున్నాయి. ప్రతి చిత్రం రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో స్ట్రీమ్ అవుతున్నాయి. ఈ సందర్భంగా మేకర్స్ తెలుగు వినోదోత్సవం హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటీవీ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, 'హ్యాట్రిక్ సక్సెస్ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈనెల 29 ప్రపంచ తెలుగు దినోత్సవం. దీన్ని ఎవరు జరుపుకోవడం లేదు. ఈటీవీ విన్ సైడ్ నుంచి మేము దీనికి శ్రీకారం చుడుతున్నాం. ఇది తెలుగు వినోదోత్సవం. ఈనెల 23 నుంచి 29 వరకు ఈటీవీ విన్ కేవలం 29 రూపాయలకే సబ్‌స్క్రిప్షన్ చేసుకోండి. 'కానిస్టేబుల్ కనకం, ఆల్ ఇండియా ర్యాంకర్స్, అనగనగా' ఈ సినిమాల విజయాల క్రెడిట్ దర్శక, రచయితలకు, నటీనటులకు, ఈ విన్ టీంకు దక్కుతుంది' అని తెలిపారు. 'ఈ మూడు సక్సెస్‌మీట్‌లు కలుపుకొని ఒక వేడుకగా చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈటీవీ విన్‌లో మనందరికీ నచ్చే మన కథలు ఉంటాయి. అవి ఉన్నంతకాలం మనం ఇలా కలుస్తూనే ఉంటాం' అని ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ చక్రవర్తి చెప్పారు. ఈ వేడుకలో నాయిక వర్ష బొల్లమ్మ, డైరెక్టర్ ప్రశాంత్, ప్రొడ్యూసర్ సాయిబాబా, రచయిత బివిఎస్ రవి, డైరెక్టర్ సందీప్ రాజ్, నటులు చైతన్యరావు, హర్ష, డైరెక్టర్ జోసఫ్, డైరెక్టర్ సన్నీ తదితరులు పాల్గొని తమ విజయానందాన్ని వ్యక్తం చేశారు.

# అద్భుతమైన మెలోడీగా 'ఇలా చూసుకుంటానే'



నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై మున్నా ధులిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ నిర్మాతలు. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణంగా నటిస్తున్న ఈ చిత్రం నుంచి 'ఇలా చూసుకుంటానే' అనే మెలోడీ పాటను ఆదివారం హీరో రానా దగ్గుబాటి తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు. పాట విని, అద్భుతంగా ఉందంటూ చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా మేకర్స్ మాట్లాడుతూ 'ఇది అద్భుతమైన మెలోడీ పాట. 'నీలి నీలి ఆకాశం' పాట సీక్వెల్‌గా, అంతకన్నా గొప్పగా ఉంటుంది. ఈ పాటను మొత్తం జమ్మూ కాశ్మీర్, మలేషియా ప్రకృతి అందాలలో చిత్రీకరించాం. అనూప్ రూబెన్స్ అద్భుతమైన బాణీ అందిస్తే, సిద్ శ్రీరామ్ తన గాత్రంతో ప్రాణం పోశారు. ఇక చంద్రబోస్ రాసిన సాహిత్యం అత్యద్భుతంగా ఉంది. అద్భుతమైన మెలోడీ పాటగా అందర్నీ అలరిస్తోంది. ఇది పూర్తిగా వినోద భరిత చిత్రం. యూత్, ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వేగంగా జరుగుతోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం' అని తెలిపారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in